ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:24.05.2025 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం పై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.
2. పోలవరం ప్రాజెక్ట్ లో dead స్టోరేజ్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ ఎత్తిపోతలు చేపట్టకుండా తగిన చర్యలు చేపట్టాలని గోదావరి బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
4. నైరుతి ఋతు పవనాలు ఈరోజు కేరళలో ప్రవేశించాయి. June 1 నాటికి తెలంగాణా చేరుకోవచ్చునని అంచనా వేస్తున్నారు.

---------------------

**CM:** ఉగ్రవాదం పై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఢిల్లీలో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో మాట్లాడుతూ ఆయన పాకిస్తాన్ ప్రేరేపిత

ఉగ్రవాదాన్ని వ్యతిరేకించడంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఒకనాడు ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు స్పష్టతను మరొకసారి చూపవలసిన సమయం వచ్చిందని అన్నారు. భారత్ అనేది రాష్ట్రాలతో కూడిన ఒక సమైక్య దేశం అని అంటూ అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర సుస్థిర అభివృద్ధి ద్వారా మాత్రమే వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకోగలమని ఆయన అన్నారు. జాతి ప్రగతి ప్రతి రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధితో సన్నిహితంగా ముడిపడి ఉందని అందువల్ల వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు మద్దతు ఇచ్చి అక్కడ ఉన్న అవకాశాలను సమర్థవతంగా ఉపయోగించుకోవాలని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రజల ప్రతినిధిగా రేవంత్ రెడ్డి తెలంగాణ రైసింగ్ 200047 అనే నినాదంతో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక ప్రకటించారు. వికసిత్ భారత్ కు అనుగుణంగా ఈ దార్శనికత అవలంబించనున్నట్లు ఆయన చెప్పారు. దేశంలో స్థూల జాతీయోత్పత్తి రేటు విషయంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యాన్ని చేరుకుంటుందని రానున్న పదేళ్లలో ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకుంటామని రేవంత్ రెడ్డి చెప్పారు.

**MSL**

------------------------

**PM NITI AYOG :** ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక గమ్యాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరచాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈరోజు న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ పాలకమండలి పదవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన వన్ స్టేట్ వన్ గ్లోబల్ డెస్టినేషన్ వల్ల ఆ

చుట్టుపక్కల ప్రాంతాల్లో నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి అని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే నగరాలను రూపొందించాలని అంటూ మోడీ భారత్లో పట్టణీకరణ వేగంగా సాగుతుందని కార్మిక శక్తిలో మరింతగా మహిళలకు భాగస్వామ్యం కల్పించాలని పిలుపునిచ్చారు. మహిళలను కార్మిక శక్తిలో సగౌరవంగా పాత్ర కల్పించే విధంగా చట్టాలు విధానాలను రూపొందించాలని కూడా ఆయన అన్నారు.

**NSD**

------------------------

**CWC:** పోలవరం ప్రాజెక్ట్ లో dead స్టోరేజ్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ ఎత్తిపోతలు చేపట్టకుండా తగిన చర్యలు చేపట్టాలని గోదావరి బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. పోలవరం నుంచి ఎత్తిపోతలు చేపడితే తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత ఉండదని, గోదావరి డెల్టాకు నష్టం జరుగుతుందని లేఖలో పేర్కొంది. ఈ మేరకు లేఖ రాస్తూ రాష్ట్ర సేద్యపు నీటి శాఖ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్ ఆంధ్ర పదేశ్ కేంద్ర జల సంఘం ఆమోదం లేకుండానే ముందుకి పోతోందని దీనివల్ల గోదావరి పరివాహక ప్రాంతం ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. తెలంగాణ ఏ ప్రాజెక్టు చేపట్టినప్పటికీ నీటి కొరత పేరిట అభ్యంతరాలు వ్యక్తం చేసే ఆంధ్రప్రదేశ్ డెడ్ స్టోరేజ్ నుంచి ఇప్పుడు కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభిస్తుంది అని అన్నారు. ఇది కేంద్ర జల సంఘం నిబంధనలకు వ్యతిరేకమని అందువల్ల జలసంఘం తక్షణం జోక్యం చేసుకొని ఆంధ్రప్రదేశ్ను ఆపు చేయాలని ఆయన కోరారు.

**DESK**

--------------------

**KTR:** భారత రాష్ట్ర సమితి పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నామని చెబుతూ ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు హోదాతో సంబంధం లేకుండా పార్టీలో ప్రతి సభ్యుడు కూడా నాయకత్వానికి సలహాలు సూచనలు చేసేందుకు తమ అభిప్రాయాలు పంచుకునేందుకు స్వేచ్ఛ కల్పించామని చెప్పారు. తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన బహిరంగంగా చర్చ జరగాలని తాము ప్రోత్సహించినప్పటికీ పార్టీకి సంబంధించిన అంతర్గత విషయాలను మాత్రం క్రమశిక్షణతో సమైక్యతతో అంతరంగికంగా చర్చించడమే మంచిదని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు కార్యవర్గ సభ్యులు ఇతరులకు తనతో సహా నాయకులందరితో కూడా మాట్లాడేందుకు తమ అభిప్రాయాలు ఆందోళనను తెలియజేసేందుకు అవసరమైన అవకాశాన్ని వాతావరణాన్ని కల్పించామని ఆయన చెప్పారు. పార్టీ పునర్నిర్మాణం పట్ల సమ్మిళితమైన వైఖరి అవలంబిస్తామని అంటూ అంతర్గత వ్యవహారాలు మాత్రం పార్టీ వేదికలకే పరిమితం చేయడం మంచిదని ఆయన అన్నారు.

**DESK**

--------------------

**PCC:** Brs కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాదులో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన కవిత లేఖ వల్ల కేటీఆర్ మతిభ్రమించిందని కెసిఆర్ కు హరీష్ రావుకు కాళేశ్వరం కుంభకోణం దర్యాప్తుకు సంబంధించి నోటీసులు జారీ అయిన తర్వాత ఆయన కోపోద్రిక్తుడై ఉన్నాడని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీ ఆర్ఎస్ లో చీలిక ఏర్పడుతుందని అంటూ ఆయన బీ ఆర్ ఎస్ లో మూడు ముక్కలాటలో ఒక ముక్క అయిన కవిత వేరుపడడం తథ్యమని జోస్యం చెప్పారు. టిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు అయ్యాయని అంటూ ఆయన ఇటీవల బీజేపీ నాయకులు కేసిఆర్ పట్ల సానుభూతి ప్రశంసలు కురిపించడం అదే విషయాన్ని సూచిస్తోందని ఆయన అన్నారు. నేషనల్ నేషనల్ హెరాల్డ్ కేసు గురించి ప్రస్తావిస్తూ బిజెపి కేవలం రాజకీయ దురుద్దేశంతో ఈ ఆరోపణలు చేస్తోందని అన్నారు.

**DESK**

--------------------

**PM MANN KI BAAT:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం

అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-----------------------

**BREAK**
ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------------

**WEATHER:** నైరుతి రుతుపవనాలు ఈరోజు కేరళ చేరుకున్నాయి. జూన్ 1వ తేదీ సాధారణంగా ఆశించే తేదీ కాగా గత 16 ఏళ్లలో ఇంత ముందుగా నైరుతి రుతు పవనాలు రావడం ఇదే మొదటిసారి అని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. 2009లో చివరిసారిగా ఇంత త్వరగా వర్షాకాల వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా, June 1 నాటికి తెలంగాణా చేరుకోవచ్చునని అంచనా వేస్తున్నారు.

**NSD**

-----------------------

**RAINS:** ఈనెల 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షపాతం అవుతుందని వాతావరణ శాఖ తెలియజేస్తుంది నిర్మల్ నిజామాబాద్ జగిత్యాల మెదక్ కామారెడ్డి జిల్లాల్లో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి ఆదిలాబాద్ మంచిర్యాల

సిరిసిల్ల సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురుస్తుంది.

**DESK**

-------------------

**SEIZED:** అసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ లో పోలీసులు 60 లక్షల రూపాయలు విలువ చేసే 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురు వ్యక్తుల్లో ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నారు అని ఒకరు పారిపోయారని పోలీసులకు తెలియజేశారు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఈ విషయం తెలియజేస్తూ నిషిద్ధ నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

**PTC/ASFD**

-------------------------

**UTTAM:** నల్గొండ జిల్లాలో భూసేకరణ పూర్తి చేసి పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై పని ప్రారంభించాలని సేద్యపు నీరు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు నల్గొండ జిల్లా నక్రేకల్ నియోజకవర్గంలో ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రగతిని మంత్రి సమీక్షించారు తన పర్యటన సందర్భంగా ఆయన సేద్యపు నీటి ప్రాజెక్టులకు భూ సేకరణ అటవీ భూముల సమస్యలు ఇతర అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు పెండింగ్ ఎత్తిపోతల పథకాలు పూర్తి కావడంతోనే వేలాది ఎకరాలకు సేద్యపు నీరందుతుందని ఆయన చెప్పారు అందువల్ల భూసేకరణ ప్రక్రియలు

వేగవంతం చేయాలని ఇంకా జాప్యం లేకుండా నిర్మాణం పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

**PTC/NLG**

-------------------------

**SURVEYORS:** భూభారతి చట్టం కింద సర్వేయర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26వ తేదీ నుంచి జూలై 26వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలియజేశారు. వరంగల్లోని దేశాయిపేటలో సి కె ఎం కళాశాలలో 50 రోజులపాటు 315 మంది లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు శిక్షణ ఇస్తారని ఆమె తెలియజేశారు ఎంపికైన సర్వేయర్లు ఈ శిక్షణకు హాజరయ్యి భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆమె సూచించారు.

**PTC/WGL**

---------------------

**DGP:** రాష్ట్రవ్యాప్తంగా గన్ లైసెన్సులను సమీక్షించాలని పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేంద్ర ఆదేశించారు. తెలంగాణలో 9294 ఆయుధాల వినియోగానికి 7125 గన్ లైసెన్సులు ఇంతవరకు మంజూరు చేసినట్లు అధికార గణాంకాలు తెలియజేస్తున్నాయి. వాటిల్లో 510 లైసెన్సులను గత మూడేళ్ళలో మంజూరు చేశారు. ముఖ్యంగా, చట్ట పరంగా ప్రతికూల నోటీసు ఉన్న వ్యక్తుల వద్ద ఉన్న లైసెన్స్ లను సమీక్షించాలని డిజిపి అధికారులను ఆదేశించారు. వారికి నోటీసులు జారీ చేయాలని కమిషనర్లు పోలీసు సూపరింటెండెంట్ లను ఆయన ఆదేశించారు.

తాము ఆయుధాలు ఎందుకు కలిగే ఉన్నారో వారు సరైన కారణాలు చెప్పగలిగి ఉండాలని నిజమైన కారణం చెప్పినవారికి మాత్రమే లైసెన్స్ renew చేయాలని dgp తెలియజేశారు.

**DESK**

**------------------**

**MADIGA:** మాదిగ వర్గానికి చెందిన వారికి క్యాబినెట్లో మంత్రి పదవులు కల్పించాలని మాదిగ కులాలకు చెందిన శాసనసభ్యులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు శామ్యూల్, వేముల వీరేష్, కాలే యాదయ్య ముఖ్యమంత్రినీ కలుసుకుని ఈ మేరకు ఒక వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ వర్గానికి చెందిన వారికి తగు ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని అంటూ కాంగ్రెస్ పార్టీ పట్ల తాము విధేయులమని ఇటీవల ఎన్నికల్లో కూడా మాదిగ వర్గానికి చెందినవారు చెప్పుకోదక్క మద్దతు అందించారని పేర్కొన్నారు.

**DESK**

**------------------**



**<u>PM-NITI AAYOG</u>**:

Prime Minister Narendra Modi has asked states to develop at least one tourist destination per State at par with global standards and by providing all facilities and

infrastructure. Chairing the tenth Governing Council Meeting of NITI Aayog in New Delhi today, the Prime Minister emphasized on One State: One Global Destination saying that this would also lead to development of the neighbouring cities as tourist places. Stressing on the need to work towards future ready cities, PM Modi said that India is getting rapidly urbanized. PM Modi further urged all to work towards inclusion of women in workforce. He said, laws and policies should be made so that women can be respectfully integrated in the workforce. (PM-BYTE)---9

**MADIGA**:

Legislators belonging to the Madiga community have requested Telangana Chief Minister Revanth Reddy to allocate cabinet positions to members of their community. Government Whip Adluri Laxman Kumar, along with MLAs Mandula Samuel, Vemula Veeresh, and Kale Yadaiah, met the Chief Minister and submitted a memorandum outlining their demand. The MLAs emphasised the importance of fair representation for the Madiga community in the state cabinet and reiterated their loyalty to the Congress party, highlighting the community's significant electoral support in the recent elections. (DESK)---8

**DGP**:

Telangana Director General of Police (DGP) Dr Jitendra ordered the review of gun licenses across the state. According to official data, 7125 gun licenses have been issued across Telangana for the use of 9294 firearms. Out of the total licenses, 510 were issued in the last three years. The DGP instructed officials to specifically review the licenses of people under adverse notice. The DGP asked commissioner and superintendents of police to issue notices to those under adverse notice. The licensees must provide reasons for possessing the arms. The license must only be renewed if the people provide genuine reason.(DESK)---8

---25

**WEATHER**:

The southwest monsoon has arrived in Kerala today, eight days ahead of its scheduled date of 1st June, marking the earliest onset in the last 16 years. India Meteorological Department has said this is the earliest date of monsoon onset over Kerala after the year 2009. (NSD)---3

**PM - MANN KI BAAT**:

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM. It will be the 122nd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.(NSD)-8

**PCC:**

Telangana Pradesh Congress Committee (TPCC) President Mahesh Kumar Goud alleged that BRS Working President KT Rama Rao is making baseless allegations against Chief Minister Revanth Reddy. Talking to the media in Hyderabad today, he claimed that KTR has gone "crazy" over Kavitha's letter and is reacting with rage after notices were issued to KCR and Harish Rao in connection with the Kaleshwaram scam. He predicted a split within the BRS, saying, "In the three-

piece fight of BRS, one piece - Kavitha - is sure to separate." He further alleged that the BRS and BJP were working hand in glove, citing recent gestures of sympathy and praise for KCR by BJP leaders. Referring to the National Herald case, Goud dismissed it as a politically motivated move by the BJP.(DESK)---10

---46



**HAJ ARRANGEMENTS (URDU):**

Indians who embarked on Haj pilgrimage appreciated arrangements and the quality of facilities offered by the Indian government to ensure a smooth and seamless journey for all in Saudi Arabia. The Ministry of Minority Affairs today posted on X that it is the constant endeavour of the Ministry to ensure a comfortable and dignified journey for every Haj pilgrim. (NSD)---4

**CWC**:

The Telangana government has raised objections to Andhra Pradesh's proposals to lift water from the dead storage of the Polavaram project. In a letter addressed to the Godavari Board and the Polavaram Project Authority, the state's Chief Engineer of the Irrigation Department, Anil Kumar, stated that Andhra Pradesh is proceeding with the project without the approval of the Central Water Commission (CWC), which could harm the interests of the Godavari delta system. He pointed out that while Andhra Pradesh raises objections to every project undertaken by Telangana citing lack of water availability, it is now proposing a new lift scheme from the dead storage. He emphasized in the letter that undertaking lift operations from dead storage is against CWC regulations, and urged the CWC to intervene immediately and stop Andhra Pradesh from going ahead with the project.(DESK)--9

**SEIZED**:

In Kagaznagar, Asifabad district, the police have seized 20 quintals of banned fake cotton seeds worth ₹60 lakhs. Out of the four accused, three have been taken into custody while one is absconding, according to the police. District SP D.V. Srinivas Rao warned that strict action will be taken against anyone found selling banned fake cotton seeds.(PTC/ASFB)-4

---61



**CM**:

Telangana Chief Minister Revanth Reddy reiterated that the state government fully supports the central government in the fight against terrorism. In his speech at the NITI Aayog Governing Council meeting held in Delhi, he emphasized the need to carry forward the leadership qualities and clarity of purpose once demonstrated by Former Prime Minister Indira Gandhi in opposing terrorism sponsored by Pakistan. He highlighted that India is a union of states and that a developed India can only be realized through the integrated and sustainable development of all states and Union Territories. He stated that the nation’s progress is closely linked with the development of each individual state and Union Territory, and therefore, it is essential to support rapidly developing regions and utilize their potential effectively. Representing Telangana and its people, Revanth Reddy announced the launch of the state’s development initiative under the slogan Telangana Rising 2047, aligning with the vision of a developed India. He expressed Telangana’s commitment to achieving the goal of becoming the leading state in the country in

terms of GSDP, aiming to reach the $1 trillion mark within the next ten years**.(MSL)---**15

**UTTAAM**:

Irrigation and Civil Supplies Minister Uttam Kumar Reddy has directed officials to immediately complete land acquisition and begin work on the pending lift irrigation projects in Nalgonda district. The Minister reviewed the progress of the Ayitipamula Lift Irrigation Project in the Nakirekal constituency of Nalgonda district. During his visit, he also conducted a review on issues related to land acquisition for irrigation projects, forest land concerns, and other related matters. He emphasized that once the pending lift irrigation projects in the district are completed, thousands of acres can receive irrigation water. Hence, he instructed that land acquisition processes be expedited and construction work be initiated without delay.(PTC/NLG—

---85



**SURVEYORS**:

Warangal District Collector Dr. Satya Sharada announced that training classes will be conducted from May 26 to July 26 for individuals selected as licensed surveyors to carry out land surveys as part of the registration process under the Bhoo Bharati Act. She stated that 315 licensed surveyor candidates will undergo training over 50 working days at CKM College in Deshaipet, Warangal. The Collector urged the selected surveyors to attend the training sessions and gain a thorough understanding of the Bhoo Bharati Act.(PTC/WGL)

**RAINS**:

The Meteorological Department has forecast heavy rainfall across the state until the 29th of this month. It stated that tomorrow, heavy to very heavy rains are likely in the districts of Nirmal, Nizamabad, Jagtial, Medak, and Kamareddy. Heavy rains are expected at isolated places in Adilabad, Mancherial, Sircilla, and Sangareddy districts, while moderate rainfall is likely in the remaining districts.(DESK)---5

**KTR**

Reaffirming the Bharat Rashtra Samithi's (BRS) commitment to internal democracy, its working president K T Rama Rao stated that the party fostered an environment where every member, regardless of position, is free to share suggestions and ideas with the leadership. At a press conference at Telangana Bhavan, he emphasised that while open dialogue is encouraged, internal issues should be addressed within party forums to maintain unity and discipline. He highlighted that the party provides ample opportunities for workers, functionaries, and office bearers to engage with the leadership, including himself, to voice their views and concerns. He stressed the party's inclusive approach to rebuilding but urged that internal matters remain within party forums.(DESK)---9



**HEADLINES**

1. Telangana Chief Minister Revanth Reddy reiterated that the state government fully supports the central government in the fight against terrorism.

2. The Telangana government has raised objections to Andhra Pradesh's proposals to lift water from the dead storage of the Polavaram project.

3. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM.

4. The southwest monsoon has arrived in Kerala today and expected arrive in Telangana by June $1^{st}$ .

**ORDER:** CM – PM NITI AYOG (BYTE)-CWC-KTR – PCC-PM MANN KI BAAT----BREAK----WEATHER-RAINS-HAJ ARRANGEMENTS (URDU)-SEIZED-UTTAM-SURVEYORS-DGP—MADIGA-OTHER ITEMS IF ANY...